

సోమంచి రామం

# సుఖసంసారానికి...

"పొదున్నే తయారయ్యావ్! చీపురు పుచ్చుకుని!- ఒక్కరోజు ఊడ్చకపోతే యేం కొంప మునిగి పోతుందా?" —కోపం పట్టలేక అరిచాడు బాబిగాడు

పక్కమీద నుంచి లేచేసరికి పాప చీర పైకి యెగగట్టి కొబ్బరి నెలచీపురుతో వీధిగుమ్మం ముందు పాచి ఊడుస్తున్న దృశ్యమది! ఏం పాచి ఊడిస్తే తప్పా? అని అప్పుడే మీ మనసులో అనుకుంటున్నారు కదూ! నాకు తెలుసు- తప్పనికాదు కాని-

'తెల్లారిందా నా తిప్పలకి! నా యేడుపేదో నేను యేడుస్తాను- మీరూరుకోండి!...." అంటూ వీధంతా ఊడవడం ప్రారంభించింది పాప- అంటే మా బాబిగాడి "బీబీ"- సహధర్మచారిణి

బాబిగాడికి చిరాకెక్కువయి పోయింది. ఒక్కరోజు పనిమనిషి రాకపోతే- వీధంతా ఊడ్చి తీరాలా? కాస్త గుమ్మం కడిగి ముగ్గేస్తేపోదూ ఆ మర్నాడు పనిమనిషిచేత ఊడిపించవచ్చుగా!

"నీమాట నీదేనన్నమాట రేపు ఆ అమ్మాయి శుభ్రంగ ఊడుస్తుం

**ఇద్దరికీ ఇష్టమైన వాటినే తెలుసుకుని ఎప్పుడూ అవే చేస్తుంటే కలతలు, కలహాలు రావు.... ఇద్దరిలో ఏ ఒక్కరైనా ఎంత చిన్నపని చేసినా కొండంత సంతోషంతో మెచ్చుకోవడం నేర్చుకుంటే - అది సుఖసంసారానికి ఎంతో సహాయపడుతుంది....**

డిగా వార్లే యిక లోపలికి వచ్చెయ్!...." అన్నాడు.

"ఇదిగో! పొద్దున్నే గొడవపెట్టకండి! నేనేదో చేసిపెడతాను. మీరు వెళ్ళి మొహం కడుక్కోండి! ఈ లోగా—" అంటూ గుమ్మం కడిగింది నీళ్ళయిపోయాయి ...

దొడ్లో నూతిదగ్గర కెళ్ళింది బకెటువిండ నీళ్ళు తోడింది. ప్రక్కవాళ్ళ దొడ్లో కెళ్ళింది. పేడ తెచ్చింది. నీళ్ళలో కలిపింది. కళ్ళాపు ప్రారంభించింది. ఇలాగ బజార్న పడి చెయ్యడం బాబిగాడికి సుతరామూ యిష్టంలేదు... ఇంట్లో నాలుగు గోడలమధ్య యెంతైనా పనిచెయ్యి-కాదనను- వీధిలో పేడనీళ్ళు చల్లడం తడిబట్టల్తో మడి నీళ్ళంటూ వీధంట భుజాన్ని బిందె ఎత్తుకురావడం-మానెయ్యి! అని ఎన్నిసార్లో చెప్పాడు అసలు యీ గొడవకంతకు కారణం ఆ పనిమనిషి! అది రాకపోవడమే చెప్పాపెట్టకుండ మానేస్తుంది! వచ్చి న్నాడు మాత్రం కాఫీతో సహా జీతం పుచ్చుకుంటుంది.

"ఏం? లోపలికి వస్తావా లేదా?" యింకోసారి గట్టిగా అరిచాడు!

కళ్ళాపు జల్లుతున్నదలా ఒక్కసారి తలెత్తి బాబిగాడికేసి అదో రకంగ విసుగ్గా, కోపంగ చూసి మళ్ళీ తనపని తాను సాగించింది.

"ఛీ! ఛీ! దరిద్రపు కొంప! దరిద్రపు రకాలు .." అంటూ విసుక్కుంటూ. పళ్ళకొరుకుతూ లోపలికొచ్చేశాడు. మొహం కడుక్కోబుద్ధి కాలేదు .. అసలు మొహం కడుక్కోవాలనే బుద్ధికూడ లేకపోయింది ఓ రెండు మూడు నిముషాలకి బకెట్, చెంబులతో దొడ్లోకి వచ్చింది పాప

బాబిగాడికి ఒళ్లమండిపోతోంది. అప్పటికి టైము ఏడవుతోంది. ఇంతవరకు కాఫీనీళ్ళు పెట్టలేదు. పాచి మొహంతోనే ఉంది. పాలు వచ్చేశాయి. స్టౌ కూడ అంటించనేలేదు. మళ్ళీ ఏం కేకలేయాలో అర్థంకాక ఊర్కొన్నాడు. క్షణంసేపుగడిచాక-

ఏడయింది! యింతవరకు నా మొహానికి కాఫీలేదు." అంటూ విసుక్కున్నాడు

"అలా నామీద విరుచుకు పడకపోతే కాస్త మొహం కడుక్కుని స్టౌ అంటించి నీళ్ళన్నా పడెయ్యకూడదూ!" అంది విసురుగా!

"కాఫీ కాచుకుని, వంటచేసుకు తినడానికైతే నిన్నెందుకు చేసుకోవడం?"

"అయితే యిక వంటకీ వాకిలికీ అన్నమాట నేను!" అంది రోషంగ!

"అవి చేసిపెట్టావనేగా నిన్ను చేసికొని పెంచుకొన్నాను యీసంసారాన్ని! ఈదలేక ఛస్తున్నాను " అన్నాడు

"సంసారమన్నాక మీకూ బాధ్యతుంది. మీరూకాస్త చెయ్యొచ్చును." అంటూ మొహం కడుక్కొందుకు వెళ్ళింది పాప.

"ఈ వితండవాదమేనా! త్వరగా కాఫీ యివ్వడముందా "

"పాచి మొహంతో కాఫీ యెలా కాస్తాను? యిదిగో- మొహం కడిగేసికొని పెడతాను "

"పాచిమొహంతో ఆ కళ్ళాపు అది జల్లి టైము వేస్ట్ చెయ్యొచ్చేం?"

"ఇదిగో! ఊర్కోండి!- ఎవరేనా వింటే నవ్విపోతారు. వీధి గుమ్మంలో పాచి ఊడ్చి ముగ్గేసుకోవడం కూడా తప్పేనా? - అయినా అన్నీ మీకెందుకు ?- ఆడపని. మగపని- అని లేకుండ నాఏడుపేదో నేను యేడుస్తాను .."అంటూ మొహం కడుక్కుని కాఫీప్రయత్నంలోకి దిగింది.

బాబిగాడు కోపంతో ఏంమాట్లాడలేక యివతలకొచ్చేశాడు.... పడక్కుర్చీలో కూర్చుని అలా యింటివాసాలకేసి చూస్తూ...

* * *

బాబిగాడు నిద్రలేచాడు.... నిద్ర లేచేసరికి ఎదురుగ చిరునవ్వుతో పాప.

"లేచారా! డియర్!.... అవిగో నీళ్లు!... యిదిగో బ్రష్ మీద పేస్టు వేశాను... వన్ మినిట్ లో గా రావాలి!.... కాఫీరెడీగా ఉంది! .. బెడ్ కాఫీ యిమ్మంటారా? .. బిస్కట్లు తింటారా?.... ఏం? .. అలా ఉన్నారు? యింకా బద్ధకంగా ఉందా?..." అంటూ దగ్గర కొచ్చింది.

"ఆ! .. బద్ధకంగానే ఉంది. ఒళ్ళంతా నొప్పులుగా కూడాఉంది .. తల నొప్పిగా కూడ ఉంది! .. యిదిగో చూడు... తల "అన్నాడు బాబిగాడు.

"అయ్యో ... అలాగా!... అంటూ పాప వంగుని బాబిగాడి నుదుటిమీద చెయ్యి పెట్టబోయింది ఆమె పైట చెంగు జారి బాబిగాడి ముఖం మీద పడింది. ఉక్కిరిబిక్కిరయాడుబాబిగాడు. దాంతోఖంగారుపడి పాప పైట చెంగు లాక్కోబోయింది. అప్పుడు బాబిగాడి కళ్ళు ఆవిడ మంగళ సూత్రాలున్నచోట సూటిగా చూశాయి. దాంతో ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి సిగ్గుతో! అంతే! .. అమాంతం ఆమెను ఒక్కసారి మీదకు లాక్కుని ఆమెగుండెల్లో తన ముఖం దాచేసుకున్నాడు, రెండు చేతుల్లో ఆమెను బంధించేస్తూ!

"అబ్బ! చాల్లెండి!.... అవతల అత్తయ్యావాళ్లు .. అయినా పాచి మొహంతో ఏమిటీ?.. " అంటూ తప్పించుకోబోయింది.

"ఓహో! అదా సంగతి! మొహం కడుక్కున్నాయితే ఫర్వాలేదన్నమాట...." అంటూ ఉషారుగ తలవేస్తూ లేచాడు బాబిగాడు ..

* * *

ఏం? ఖంగారుపడుతున్నారా?. ఇలాంటి రంగుల కలలుకనని మొగాడు ఉంటాడంటారా?....అదే మొగుడు ఉంటాడా?... మరి మా బాబిగాడు మొగుడైన ఓ మగాడేగా! కేవలం యివికలలేనా?... కాదు యదార్థాలే!.... యదార్థంగా జరిగేవే! ఎప్పుడు? ఊహించుకోండి ఏం? గుర్తొస్తోందా? దస్సాల్ క్రితం సహాలే ..

* * *

వాసాలు లెక్కపెడుతున్న బాబిగాడికి టైమెంతయిందో తెలియలేదు ..

"అమ్మడూ! ఆయనగారు మొహం కడుక్కున్నారేమో చూడు! యిదిగో యీకాఫీ తీసికెళ్ళియిచ్చిరా!" అంటూ పెద్దదానికి పురమాయించింది పాప!

ఏం తనచేత్తో తాను తేకూడదూ! తెచ్చి యిస్తే యేం? అరిగిపోతుందా? తనకి కోపం వచ్చిందని తెలుసుగా! వచ్చి బ్రతిమాలకూడదూ!

"నాన్నగారూ! కాఫీ...." అంది పెద్దది... బాబిగాడి ఆలోచనలు ఆగిపోయాయి.

ఇక బాగుండదని లేచి గబగబా విసురుగా లోపలికి పోయి చెంబతో నీళ్ళు ముంచుకున్నాడు బిందెలో నుంచి పెద్ద శబ్దంచేస్తూ! ఏదో మొహం కడిగి అయిందనిపించాడు. గడగడ కాఫీ త్రాగేశాడు ... ఈలోగా బకెట్టు పుచ్చుకుని నూతి దగ్గరకు చేరింది పాప నీళ్ళుతోడి తొట్టెలో పోయడానికి! బాబిగాడికి బాధేసింది. పోనీ వెళ్ళి నీళ్ళుతోడుదామనిపించింది. కాని అంతలో అహం అడ్డం తగిలింది .. అంతే శాస్తికావాలి ఎవడికోసం! చేతులారా చేసుకొంటోంది! చూస్తున్నాగా! పనిమనిషి రానినాడు మరీ బాధ స్తం చేస్తుంది! అక్కడికి చుట్టుపక్కలవాళ్ళంతా చూసి ఎంత ఓపికమంతురాలో యీవిడ- అని అనుకోవాలని-ఏమైతేనేం? ఆరోజు అలాగే అంటీ ముట్టనట్లుగానే గడిచిపోయింది బాబిగాడికి, పాపకు—

* * *

"అబ్బ! చంపేశావు...." అన్నాడు బాబిగాడు గోంగూర పచ్చడి కలుపుకుని ముద్ద నోట్లో పెట్టుకోగానే!

"ఏం? ఏమొచ్చిందీ!" చాలా తేలిగ్గానే అనేసింది పాప!

"ఏమొచ్చిందా' కళ్ళు కనపడ్డం లేదూ! నాకళ్ళల్లో నీళ్ళెలా వస్తున్నాయో? నోరు మండి పోతోంది. యింతంత గొడ్డుకారాలు పచ్చళ్ళలో వెయ్యద్దని ఎన్నిసార్లు చెప్పాను?"

"ఏం కారముంది? మరీ చెప్తారు! చిన్నపిల్లలు తిని వెళ్ళారు" అంది అతి సామాన్యంగానే!

"పిల్లలూ తింటారు.... నువ్వూ తింటావు....నీకు అంత కారం కావాలంటే వేరే యింత పచ్చడిచేసికో! నాకుమాత్రం కొంచెం కారం తగ్గించి వేయమని చెప్పలేదూ!...."

"ఆ! మరే.... నాకొక్కతెకోసమే యీ పచ్చళ్లు....యీతిండి!"

"అయినా నీకంత వంతమెందుకు? కాస్త కారం తగ్గించవచ్చుంటే."

"ఏం కారమేశాను? నాలుగంటే నాలుగే మిరపకాయలు వేశాను. ఈమాత్రానికే కారముంటుందా?"

"నాలుగంటే నీ దృష్టిలో పావు కిలో కాయలు.. వద్దుబాబోయ్ నీర్దు నీకు, నీ పెద్దలకు వెయ్యి దణ్ణాలు పెడతాను. అగోడ్డుకారాలు వేసి ఎప్పుడో పోయే నా ప్రాణాలు యిప్పుడే తీసేయకు! నీకొక దణ్ణం పెడతాను.."

"నా కెందుకు దణ్ణాలు? నేనే మీకు పెడతాను.... నేనేదో వేసుకుని తిని పోతున్నాననేగా మీ బాధ. అంత బాధగ ఉంటే వేసికోకుండ ఉండకపోయారా! హాయిగ ఉండే వారు...." అంది ముక్కు చీదేస్తూ!

"యిప్పుడు నువ్వు తింటున్నావని యెవరన్నారే .... అయినా కడుపు నిండా తినడానికాదూ యీ శ్రమంతా! యీ సంపాదనంతా! యీ నౌకరీ అంతా యెందుకు? అతి నేదేదో శుభ్రంగ, శుచిగ ఉండాలని అంటున్నాను ... అంతే!"

"ఏమో! నా కంతకన్నా చేత కాదు....అయినా చూస్తున్నాగా!.... ఈ మధ్య మరీ మొదలెట్టారు.... అయినదానికి, కానిదానికి కొల్చుకు తినడం — అంత కారం యెక్కువైతే కాస్త పప్పుడే తక్కువ కలుపుకో కూడదూ!" అంతే!.... కళ్ళు నీళ్ళు పెట్టేసింది పాప!

"అమ్మా! తల్లీ! ఎరక్కపోయి న్నానే! ఊర్కోమ్మా ... ఊర్కో! ఆ గంగా ప్రవాహాన్ని కట్టెయ్యి... యింకెప్పుడూ అనన్లే! పచ్చడి కారంగా ఉన్నా, కూర ఉప్పగా ఉన్నా. చారు చప్పగా ఉన్నా. ఏది యెలా ఉన్నా — తినేస్తాను నోట్లో పెట్టుకుని- నోరు మూసేసుకొని మరీ తినేస్తాను .. నోరుతెరిస్తే ఒట్టు- సరా! ఇక ఊరుకో!"

"అంతంత మాటలెందుకులెండి! రేపటినుంచి మీకో వంట- మీ పిల్లలకో వంట—చేసి పడేస్తాను...."

"మరి నువ్వు తినవా?"

"నేను తిని పోతున్నాననేగా మీ బాధ. మీకు, మీపిల్లలకు పొద్దున్న లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే దాక యింత చాకిరీ చేస్తుంటే ఓ ముద్ద పడేస్తున్నారు నా మొహానికి— దానికే యింత బాధగా ఉంది మీకు! అవును మరి! నేనూ అందరిలాగ యిన్నేసి వేలు పుచ్చుకుని రాలేదుగా అందుకని అలాగే ఉంటుంది...."

"ఇప్పుడాగొడవలన్నీ యెందుకే! ఏదో మాటవరసకంటే—"

"మాట వరసకేం ఖర్మ! మనసులో మాటే అన్నారు.... ఏదో కట్నంలేకుండా చేసుకొంటాననేసరికి పొంగిపోయాడు మానాన్న. ఆ పెళ్ళి కాస్త అయిందనిపించాడు. అంతా అయ్యాక యిప్పుడు మీకు నేను లోకువయి పోయాను...."

"ఛీ! ఛీ! వెధవ సోది ... వెధవ గోల.... ఏదో ఒకటి మొదలు పెడ్తావు...." అంటూ విసుగెత్తి కంచంలో చెయ్యి కడిగేసి లేచి పోయాడు బాబిగాడు

• • •

"అరె! అదేమిటి? అలా కళ్ళంబడి నీళ్ళొస్తున్నాయి! పచ్చడికారం పెట్టిందా? ఉండండి! యిదిగో.... ఈ పంచదార తినండి! కాస నెయ్యి కలుపుకోండి! ఆ...మంచి నీళ్ళు తాగారా? యిదిగో... యీ పులుసుముక్క తినరిడీ... తగ్గిపోతుంది... ఎప్పటి కప్పుడు అనుకుంటూనే ఉంటాను... ఓ మిరపకాయ తక్కువ వేద్దామని! అదేం ఖర్మో.... ఎప్పటి కప్పుడు ఓ కాయ యెక్కువవుతూనే ఉంది! ఆ! తగ్గిందా! నోరుమంట! ఏదీ? యిలా .. యిదిగో యీ ముద్దతినండి యిందులో నెయ్యి కలిపాను ...అబ్బా ఏమిటా చిన్నతనపు చేష్టలు! అబ్బ! ఆఁ! నేను నోట్లో పెట్టాలా పాపం! చంటి పిలాడు కదూ? ఏమిటీ? మనకింకా పిల్లలు పుట్ట లేదు కాబట్టి మీరే పసిపిల్లలా?.. అమ్మా! ఎంతాశ? అబ్బ ఉండండి! అన్నం తింటూ కూడ ఏమిటీ పని? మీ కారం నోరంతా నా నోటినిండా అంటింది. చాల్లెండి! అంటు మూత్తోనా?"

"ఓహో! అదా.... అంటులేకుండా అయితే ఫర్వాలేదన్నమాట....తుడిచేసుకుంటాలే! ఏదీ! ....యిప్పుడు-"

"ఊఁ అవతల వాళ్ళంతా చూస్తున్నారు."

"మరేం ఫర్వాలేదులే! వాళ్ళంతా పెద్దవాళ్ళయిపోయారు-కాబట్టిమనం చిన్నపిల్లలమయిపోదాం!"

"పాపం! అయితే యింకేం... హాయిగా ఉయ్యాలేసుకొని పడుకోండి...."

"ఓ! అలాగే.... మరి లాలించి జోల పాడుతావా?"

"ఛీ! పాడుమాటలు! పొండి! అసలు పచ్చడి కారమూ లేదు... ఏమీలేదు....అంతా యెత్తు...."

• • •

ఏం విట్టీ! యిదెలా ఉంది? వర్ణ చిత్రం నెంబర్ టూ! ఏం? యిలాంటి దెప్పుడూ అనుభవంలోకి రాలేదా! అయ్యో! అమ్మడూ! రాకేం? వచ్చేవుంటుంది....అయితే యేం గుర్తుండకపోవచ్చును.... దస్ సాల్ కే పహలే—

• • •

"ఏమే! ఆ స్టీలు కప్పు ఏమయింది? కనపడ్డం లేదు...." అన్నాడు బాబిగాడు.

"అదే... కనపడ్డంలేదు" నెమ్మదిగా అంది పాప!

"నేను కనపడ్డం లేదేం అంటే నువ్వూ అదేమాటంటావు? ఏమైంది? పోయిందా?" గట్టిగా అడిగాడు బాబిగాడు.

"ఏమో కనపడ్డం లేదు."

"అయితే పోయిందన్నమాట ఎప్పటినుంచి కనపడ్డం లేదు?"



హిమాలయాలు

"టీచర్! హిమాలయా పర్వతాలు చాలా ఎత్తయినవంటారు కదా, మన వూర్నుంచి చూస్తే కనపడవేం?" అడిగాడు బాబీ

"ఏంలేదు! అవి ఎప్పుడూ మంచుతో కప్పబడి వుంటాయి అందుకనీ..." టీచర్ కింకేం చెప్పాలో పాలుపోలేదు

ఎస్. సీతాలక్ష్మీనాయుడు
(శ్రీకాకుళం)

"ఈ ఊరొచ్చిన దగ్గర్నుంచీ!"

"మరయితే నాతో యెందుకు చెప్పలేదూ!"

"ఏం చెప్పమంటారు?"

"ఏంచెప్పడమేమిటి? పోయిందని....ప్రతీదీయింతే. ఏదన్నా వస్తువు నేనడిగితే కద్దు... లేకపోతే లేదు. అజా పజా లేదు. ఆకప్పులతోటి ప్లేట్లతోటి పనిమనుషులకు పచ్చళ్లు అవి పెట్టద్దని చెప్పానా?"

"వాళ్ళేం పారెయ్యలేదు. ఎప్పటి కప్పుడు తెచ్చేస్తూనే ఉన్నారు."

"మరయితే యెక్కడ పోయిందంటావ్! యెలా పోయిందంటావ్!"

"ఏమో అదే తెలియడంలేదు."

"ఇలా నేనడిగేదాక ఏదీచెప్పకు! ఎప్పటికప్పుడు ఏదో ఒకటిపోతూనే ఉంది!"

"ఎన్ని పోయాయేమిటి మహా! మొన్ననొక చెంబా! యివాళొక కప్పు! ఈమాత్రానికే మీ ఆస్తంతా పాడయిపోయినట్లు- నేనేదో నాశనం చేసేస్తున్నట్టు మాటాడుతున్నారే! అక్కడికీ యెంతో జాగ్రత్తగానే ఉంటున్నాను. ఎప్పుడు మర్చిపోయి దొడ్లో వదిలేశానో యేమో!"

"నా ఆస్తంటావేమిటి? యిదంతా నీది కాదూ! మనది కాదూ! జాగ్రత్తగా ఉండాలని చెప్తున్నానుకాని."

"నాదేం లేదనేగా మీ బాధ? నేనూ అందరిలా వచ్చేటప్పుడు యింత సామాను తెచ్చిపడేస్తే- యీ తిప్పలుండేవికావు. మీచేత మీచేత యిలా మాటలు...."


సినిమా తారల ప్రచారం

రు. 5000/- ల విలువ గల నగదు

మరియు బహుమతులను గెలుపొందండి

ప్రవేశ రుసుము లేదు



తెలుగు సినిమాలకు చెందిన ముగ్గురు ప్రముఖ నటులు మరియు ముగ్గురు నటీమణుల పేర్లను ప్రముఖతను బట్టి క్రమంలో వ్రాసి అత్యద్భుతమైన బహుమతులను గెలుపొందండి. వర్తమాన ఉత్తరంలో పేర్కొనబడిన పద్ధతి ప్రకారం బహుమతులు ఇవ్వబడును. మొదట స్వీకరించబడిన ఎంట్రీకి రు. 201/- నగదు ఇవ్వబడును. ప్రమోటర్ల నిర్ణయం అంతిమమైనది, చట్టబద్ధమైనది. మీ ఎంట్రీలను తెల్ల కాగితంపై 30 రోజుల లోగా పంపండి.

FILM CIRCLE (T-5)

16, SHASTRI PARK, DELHI-51



నచ్చుతుందోలేదో

"పక్కింటి పార్వతమ్మకి వాళ్లాయన వారానికో చీర తెస్తాడండీ. మీరూ తేకూడదూ?" గోముగా అడిగింది రాధ రావుని.

"తేవడం పెద్ద ప్రాబ్లమ్ కాదుగాని, నేతెచ్చిన చీర అందుకి నచ్చుతుందో లేదో...." సందేహంగా అన్నాడు రావు.

-ఐ. కృష్ణమూర్తి (కాలిబండ)

"ఛీ! ఛీ! నోర్ముయ్! ఏం మాట్లాడుతున్నావో నీకు తెలియడం లేదు. నువ్వు సామాను తెస్తేమాత్రం యింట్లో సామాను పోగొట్టుకొంటామా? మొన్న మొన్నటిదాక చూశాను కప్పు."

"అయితే నేనేమన్నా చేస్తున్నానంటారా? మావాళ్ళకేమన్నా దోచిపెడున్నానంటారా? ఎలా పోయిందో నాకు తెలియడం లేదు. యికనుంచి ఏదిపోయినా మాపుటింటి దగ్గర్నుంచి తెమ్మనిరాస్తానులెండి."

"చాలే! సంతోషించాం తెలివి తేటలకు. యిక పిచ్చివాగుడు కట్టిపెట్టు."

"అవును. నేను పిచ్చి దాన్ననేగా మీకీ చులకన. నన్ను పిచ్చిదాన్ని చేసి మీరు యిలా ఆడిస్తున్నారు. ఎప్పుడో ఏనుయ్యో- గొయ్యో యిక చూసుకోవాల్సిందే!"

"నోర్మూస్తావా? లేక నోరు నొక్కమంటావా?"

"నోరేం ఖర్మ! పీకే నొక్కేయండి! పీడావదిలి పోతుంది."

అంతే.... చెంప ఛెళ్ళుమంది!

"ఛీ! ఛీ! వెధవకొంప.... యింత కన్నా నరకం నయం." అంటూ వెనక్కి తిరిగాడు బాబిగాడు. ఎదురుగా పిల్లలు బిక్కుబిక్కుమంటూ వాళ్ళమ్మకేసి జాలిగా- బాబిగాడికేసి అదోరకం జుగుప్సతోను, యేహ్యభావంతోను- కోపంతోను చూడసాగారు. వాళ్ళ ముఖాలకేసినూటిగ చూడలేక పోయాడు. వెంటనే చెప్పులు తొడుక్కుని వీధిలోకి వెళ్ళిపోయాడు.

*

"ఏమండీ! యివాళ మీకో మాటచెప్పాలి!" అంది పాపగోముగా బాబిగాడి దగ్గరకొస్తూ! పొద్దునే తలంటు పోసుకుందేమో! తల తుడుచుకుని జారుజారుగాజడ అల్లుకునితల్లోపువ్వులుపెట్టుకుంటూంది వదులుగా వేసికొన్న వాలు జడ తెల్లని చీర- అసలే తెల్లని రంగు పాపకు- మరింత శోభనిస్తున్నాయి మరింత అందం కొట్టొచ్చినట్టుంది సాయం సమయంలో ఆ ఆహ్లాదకరసమయంలో.

"ఏమిటో దేవిగారి మాట? పెదాల దగిరదా? చెవులదగ్గరదా?"

"అంత రహస్యం ఏం కాదు లెండి!"

"మరి —"

"నన్నే మనరు కదా!"

"ఏమిటో చెప్పరాదూ!"

"ఏమనని మాటివ్వండి"

"సరే! ఏమనను...."

"అలాక్కాదు.... యిలా అర చేతిలో గిల్లాలి...."

"సరే అయితే. యిలాతే అర చెయ్యి ..." అంటూ చటుక్కునదగ్గరకు లాక్కుని పెదాలమీద పెదాలతోనే గిల్లాడు బాబిగాడు. [ఎలా గంటున్నారా? అనుభవంమీదే తెలుసుకోవాలి! ట్రై చేయండి....]

"చాలా! యికచెప్పు...."అన్నాడు కొంటెగా!"

"పోండి! మీరెప్పుడూ యింతే. వేళాపాళాలేదు...."

"యింతకీ అసలుమాట...."

"ఏం లేదండీ! మరి....మరి...."

"ఏమిటి?"

"మన చిన్న మెటల్ కప్పులేదూ-"

"ఆఁ చిన్న కప్పు! పోయిందా ఏమిటి?"

"అరె! భలే కనిపెటేశారే! ఎలా తెలిసింది?"

"ఎలాతెలవడమేమిటి?నువ్వంత గాభరాగా చెప్తోంటే పోయే ఉంటుందనుకున్నాను...."

"అవునండీ! ఎప్పుడు మర్చిపోయానో ఏమో.... దొడ్లో- కనపడ్డం లేదు...."

"సర్లే! పోయిందానికేం చేస్తాం! మిగిలినవైనా జాగ్రత్త! యింతకీ అసలుమాట-యింతేనా?"

"అవునండీ! మీకు తెలిస్తే ఏం చేస్తారోనని భయపడి ఛస్తున్నాను."

"అవును మరి ఆ తప్పుకు శిక్ష వద్దూ మరి!"

"తప్పుతుందా మరి! యివ్వండి యిప్పుడిక సిద్ధమే!"

"రెడీయేనా?" అంటూ ఒక్కసారి అమాంతం ఆమెను పొదివి పట్టుకుని —

* * *

ఇలాటి త్రివర్ణచిత్రాలు ఎన్నెన్నో కొల్లలు మరి యివన్నీ ఏమవుతున్నాయి? రంగులు మాసి పోతున్నాయా? చిత్రాలే చెరిగిపోతున్నాయా? ఏంజరుగుతోంది? ఎందుకని యీ మార్పు?

* * *

"ఆ! అర్ధశేరు పాలు ఎప్పటి నుంచి మొదలుపెట్టావు?" బాబిగాడి ప్రశ్న.

"మూడోతారీఖనుకుంటాను"

"అనుకుంటా నేమిటే ఖర్మ! ఎక్కడన్నా గుర్తుగా రాసుకోక పోయావా? అయినా ఆ కేలండరు తగలడిందిగా! దానిమీద రాయమని ఎన్నిసార్లు చెప్పాను?"

"మూడో తారీఖే! అవాళే మీరు బందరు వెళ్లారు...."

"నాబొంద... బందరు నెలకు అయిదుసార్లు వెడతాను. ఏం గుర్తో? ఏం పాడో? ఒక్కరోజు తప్పులెక్క వేసి యిస్తే వాళ్ళేమనుకుంటారు? అయినా ఎన్నింటికని నేను చావను? యింట్లోకూర్చుని పాలపద్దూ, చాకలిపద్దూ కూడ రాయలేకపోతే!"

"పోనీ అంత బాధగా ఉంటే మీరేగా పద్దులురాసే దాన్నే చేసుకోలేకపోయారా?"

"నోర్ముయ్! వెధవ సమాధానాలు నువ్వూనూ" అంటూ బాబిగాడు వెనక్కి తిరిగాడు. సరిగ్గా గుమ్మంలో నేను ప్రత్యక్షమయాను. బాబిగాడు సిగ్గుపడిపోయాడు. ఏమని పలకరించాలో తెలియక కొయ్యబారిపోయాడు. ఇంత అకస్మాత్తుగా చెప్పాపెట్టకుండ నేను వచ్చినందుకు ఒకప్రక్క, తన యింటో జరుగుతున్న అంతర్యుద్ధసమయంలో వచ్చినందుకు ఒకప్రక్క- వాడికేమనాలో తోచక —

"నువ్వు ... నువ్వు...." అంటూ నిళ్ళు నమిలాడు.

"నేనేరా!ఏం? ఏమన్నా అనుమానంగా ఉందా?" అన్నాను.

"అబ్బె! ఎంత సేపయింది వచ్చి?" ఆత్రంగా అడిగాడు.

"ఎంతరా! అయిదు నిముషాలే అయింది...." అన్నాను తాపీగా.

"ఆ... అయితే....మాయిద్దరి...." అంటూ భయంగా నోరు తెరిచాడు-

"సాంతం వినలేదురా!"

"అరె! అన్నగారా! ఎంత సేపయింది వచ్చి? రండి! రండి! అలా నిలబెటేశారేమండీ వీధిలో నే" అంటూ పాప వచ్చింది!

"అబ్బే! అబ్బే! వాడూ యిప్పుడే వచ్చాడు.... లోపలికి రమ్మంటున్నాను ... కదురా! రామం.... రా....


త్వరలో

వస్తోంది!

ఆంధ్రభూమి

సచిత్ర

మాసపత్రిక

ఏజెంట్లు

త్వరపడండి





"ఛా....లోపలి!...." అంటూ నత్తి నత్తిగా వాగేనున్నాడు బాబిగాడు.

క్షణంలో వేడి కాఫీ టిఫినుతో ప్రత్యక్షమయింది పాప! కాదనలేక మొగింపి బద్ధకంగా ఉంటే మంచం మీదనడుం వాల్చాను.

* * *

ఇక్కడ కొంత ఫ్లాష్‌బాక్ అవసరం.... అసలు మా బాబిగాడి గురించి ఏమీ చెప్పకుండ యిలా వాడి సంసారాన్ని పత్రికలో పడేస్తె వాడికి మా పెద్ద బాధ కలుగుతుంది. అందుకని వాడి పూర్వచరిత్ర లాంటిది రెండు మూడు వాక్యాల్లో చెప్పేస్తాను

మా బాబిగాడు. నేను. పాప అందరంకలిసి ఒకదగ్గరనే పుట్టాము. సారీ- కలిసిఅంటే- ఒకేఏడాదిలో అని అర్థం- అసలు మా బాబిగాడికి-పాపకి పుట్టగానే పెళ్ళయిపోయింది. బొమ్మలాటల రోజుల్లోనే వాళ్ళిద్దరూ మొగుడూ పెళ్ళాల్లా యాక్ట్ చేసేవారు. నేను వాళ్ళకన్న కొంచెం పెద్దగా ఉండబట్టి పెళ్ళిపెద్దలా ఉండేవాడిని! వయసులొచ్చి పాతి వర్షాలు మీద పడగానే- వాళ్ళిద్దరి పెళ్ళయిపోయింది అదీ నేను దగ్గరుండి జరిపించిన అంతకుముందే నా పెళ్ళయిపోయింది. ఆ తర్వాత ఉద్యోగరీత్యా యిద్దరం- సారీ- ముగురం విడిపోయాం! వాడేమో ఐడివంతులంటూ- జిల్లా బోర్డులో చేరాడు- పల్లెటూళ్ళు తిరుగుతూ హాయిగా గడ్డపెరుగు- నెయ్యి భోంచేస్తున్నాడు. నేనేమో బ్యాంకు చేరి పట్నం చేరుకున్నాను మరో పది వర్షాలు జారిపడ్డాయి. ఇన్నాళ్ళకి బాబిగాడ్ని చూడాలనిపించి రెండు రోజులు సెలవుపెట్టి వచ్చానన్నమాట! ఇదీ కథ

* * *

ఆ రాత్రి బాబిగాడు తన దుఃఖమంతా వెళ్ళబోసుకున్నాడు నా దగ్గర! మగాడు సాటి మగాడి దగ్గర ఆడది సాటి ఆడదాని దగ్గర వాపోయినటు! పైన ఉదహరించిన వి ముచ్చట్లు తనకతేనట యింకా జాతిరత్నాలనదగ్గ ఘట్టాలు కోకొల్లలుట! అలాంటి రసవత్తర సన్నివేశాలు వారానికి కనీసం అయిదారన్నా జరుగుతాయిట- ఏమిటేమిటో చెప్పుకుపోతున్నాడట తన జీవితంలో యిక జీవం లేదట! సంసారంలో సారం పోయిందిట! స్వర్గ తుల్యమనుకున్నది కాస్తా నరకప్రాయమయిపోయిందిట! వాళ్ళ ముఖాల్లో చిటపటలు- చిరాకులేతప్ప- చిరునవ్వులే కనపడం లేదట హాయిగా, ఆనందంగా, తృప్తిగా కడుపునిండ సంతోషం నింపుకుని చాల రోజులయిందిట! చిన్నప్పటినుంచి అంతగా ప్రేమించిన మనసుయిచ్చిన పాపతోనే తాను వేగలేక పోతున్నాడట! యింకా యింకా

నాకు నిద్ర ముంచుకొస్తోంది! నాకిదో బస్సు ప్రయాణంచేసి వచ్చిన్నాడు ఒళ్ళు తెలియని నిద్ర వచ్చేసుంది! అది గ్రహించే మా విజ-లక్ష్మి- ఊరెళ్ళి వచ్చానంటే- ఆ రాత్రి- సరే- మధ్యలో ఆ గొడవెందుకు లెండి? వాడి మాటలు వింటూనే నిద్రపోయాను. పాపం వాగివాగి వాడు వెళ్ళి పడుకున్నాడు కాబోలు! ఎందుకో అర్ధరాత్రి మెలకువ వచ్చింది. లేచాను. చేతి గడియారం ఒంటిగంట చూపుతోంది. మటూ నిశగి ఉంది. వరండాలో పడుకున్నాను నేను... లోపల గదిలో చిన్నగా వెలుతురు కనిపిస్తోంది. ఎందుకో పాడు మనస్సు అటు చూడబుద్ధయింది... తప్పని తెలుసు.. అయినా... నెమ్మదిగా లేచాను కిటికీ దగ్గరకెళ్ళి లోపలికి చూశాను. బాబిగాడు ఒ మంచం మీద పక్కమంచం మీద పాప- బాబిగాడి చెయ్యిపాప గుండెల మీదుంది- పాప తన రెండు చేతుల్ని వాడి చేతి మీద పెట్టుకుంది- ఓరి నీయిల్లు బంగారంగాను! అని అనుకున్నాను. మెల్లగా యివతలకు జారుకున్నాను ఇక ఆ తర్వాత ఎంతకీ నిద్రపట్టలేదు. ఎంతసేపో ఆలోచించాను. ఎందుకని యీ కలతలు? ఇవి ఒక్క బాబిగాడి సంసారంలోనేనా? చిన్నప్పటినుంచి ఒకర్నొకరు అర్థం చేసికొని యింతమించు ప్రేమించి పెళ్ళిచేసికొన్న బాబిగాడి సంసారంలోనే యిలా ఉంటే- యిక ఒకరిముఖం ఒకరికి తెలియకుండ పెళ్ళి చేసికొంటారే- వాళ్ళ సంసారాల సంగతో- అయినా నూటికి తొంభై తొమ్మిదిమంది సంసారాలో నిత్యం యిలా సాగుతూనే ఉన్నాయి. సంఘటనలు వేరవుతాయేమో కాని సంఘర్షణ మాత్రం ఒకటే- సంసారాల్లో సమస్యల్ని సృష్టించుకుని బాధలు పడుతున్నారా? ఏమిటి దీనికి పరిష్కారం? నరకప్రాయమయిపోతోందనుకున్న బాబిగాడి సంసారాన్ని బాగు చేయడానికి ఏదైనా మార్గముందా? పెళ్ళయిన కొత్తలో ఎలా ఉన్నారో- ఎంత ఆనందం అనుభవించారో అలాగే ప్రతి సంసారం యెప్పుడూ సుఖపడాలంటె యెలాగ? అందరికీ ఉపయోగపడే సూత్రం ఏమన్నా కనిపెడితే- అందరి సంగతీ ఎందుకు? బాబిగాడి సంసారం ముఖ్యం- ముందు వాడిని ఒడ్డున పడెయ్యాలి! యిలా ఆలోచిస్తూ నిద్రపోయాను

ఆ మర్నాడు తిరుగు ప్రయాణమయ్యాను

"ఒరే! బాబిగా! సంక్రాంతి సెలవలో హైద్రాబాదు రండిరా! ఎగ్జిబిషను ఏగైరాలుంటాయికూడ! పాపా! నువ్వూనూ!" అన్నాను.

"మరి పిల్లల్రా!" అన్నాడు భయంగా బాబిగాడు!

"ఓరి నీయిలు బంగారంగాను! పిల్లల్ని వదిలి ప్రేమయాత్రకి వెడదామనుకుంటున్నావేరా? వాళ్ళనీ తసికొనిరండి." అన్నాను.

"నాదేముందన్నయ్యా! ఆయనిష్టం!" అంది పాప!

"నాదేముందిరా! దానిష్టమైతే అలాగే వసాము. సిటీకూడా చూడాలని ఉంది ఓసారి." అన్నాడు. గుడ్ ఏకాభిప్రాయం కుదిరింది. యింకేం తప్పకుండా రండి." అంటూ సెలవు తీసుకొన్నాను.

* *

"అరే! విసన కర్ర తెచ్చేశారే!" అంటూ సంతోషంగా నా చేతిలోని వెదురు పేళ్ళ విసనకర్ర తీసికొని ఆనందంతో మురిసిపోయింది లక్ష్మి. పక్కనే ఉన్న బాబిగాడి భార్య పాప ఆశ్చర్యంతో నోట మాటరాక నిల్చుంది! కారణం లేకపోలేదు. అప్పటికే బాబిగాడు పిల్లలు వచ్చి వారము రోజులయింది. ఈ వారము రోజులనుంచి ప్రతిరోజూ యీవిసనకర్ర గురించి లక్ష్మి చెప్తూనే ఉంది. నేను మర్చిపోతూనే ఉన్నాను. ఆఖరికి ఆ రోజు తెచ్చాను.

"ఆ! మరి యివాళ నీ పుట్టిన రోజు కదూ! అందుకని" అన్నాను నవ్వుతూ.

"ఓహెూ నా బర్త్‌డే ప్రెజంటేషనా: చూశావా! పాపమ్మా! మీ అన్నగారి ఆపేక్ష! వారం రోజుల నాడయిపోయిన నా పుట్టిన రోజు ప్రెజంటుట- యివాళ తెచ్చాటు." అంది నవ్వుతూ!

ముందు కావలసినది? — ఆర్ ఆర్. హ






భార్య

మేజిక్ ప్రదర్శన జరుగుతోంది. మెజీషియన్ ఒక స్త్రీని రెండు ముక్కలుగా కోసేశాడు.

"అతని భార్య కాబోలు!" అన్నాడు ప్రేక్షకుల్లో గిరి, హరితో.

"కానేకాదు; భార్యయితే మళ్లీ ఒకటిగా ఎందుకు అతికేస్తాడు!" సీరియస్‌గా జవాబిచ్చాడు హరి.

-విదుర ప్రసాద్ (హైదరాబాద్)

ల్నిద్దర్నీ చూస్తుంటే- ఆయన మనసు నొప్పించకుండా' అంటోందిపావ!

"అదేనమ్మా! ఆలుమగలు యీ వృష్టితో ప్రతి విషయాన్ని చూస కుంటే యిక"

"కోపాలూ తా పా లూ రా వ టారు - అంతేగా." అంది నవ్వుతూ పావ!

"అంతేకాదు. చిరాకులూ- పరా కులూ- ఛీత్కారాలూ- చీదరింపులు అలగడాలు- మూలగడాలు. నిరా హారాలు. నిద్రాభంగాలు. ఒకటి మిటి- ఎన్నోపోతాయి. ఇది గ్రహిం చకోకే చాలమంది...."

"నాలాగ బాధపడుతూంటారు." అంది తెలిగ్గా పావ!

"నీకు తెలియకనా?" అంటూ యిదరూ భోజనాలు ముగించారు.



**మళ్లీ తీసుకోకు**

స్నేహితులంతా వచ్చారు ఇంటికి. మాట తొణకకుండా తెగ అల్లరి చేస్తున్నాడు బాబీ.

"ఒరేయ్! ఈ పావలా తీసు కెళ్లి ఏదైనా కొనుక్కో, అల్లరి చెయ్యకు" అన్నాడు ఆనంద రావు బాబీకి పావలా ఇచ్చి

"ఒరే! అల్లరి చెయ్యనుగాని, వాళ్లు వెళ్లాక ఈ డబ్బులు మళ్లీ తీసుకోకేం?" అనేశాడు బాబీ.

-ఎస్. సీతాలక్ష్మీనాయుడు
శ్రీకాకుళం.

"మీ వదినకు ఏవుట్టిన రోజుకు ఏది యిష్టమవుతుందో మనకు తెలీ దమ్మా! ఈసారికి దీని మీదకు పోయినట్లుంది మోజు. అందుకని." అంటూ కాళ్ళు కడుక్కుందుకు వెళ్లి పోయాను.

ఆ రాత్రి భోజనాల దగ్గర ఆడ వాళ్ళిద్దరి సంభాషణ యిలాసాగింది. బావిగాడు తలనొప్పిగ ఉందంటూ పడకేసేశాడు

"అదేమిటి వదినగారూ! పెధ వది....వెదురు పేళ్ళ విసన కర్ర తెస్తే ఏదో వజ్రాల హారం తెచ్చినట్లు అంత పొంగి పోతున్నారు. అదీ అయిదు రోజులనుంచీ చెప్తూన్నా నన్నారు. చెప్పిచెప్పి మీవారు...." అనబోయింది పావ.

"అక్కడే ఉందమ్మా కిటుకు- మీ అన్నగారికి మతిమరుపు యెక్కువే అనుకో! ఆమాటే అంటె బాధపడతారు చెప్పింది జ్ఞాపకం చేస్తాండాలి! నెమ్మదిగా అంతే గాని- చెప్పింది తెలేదని కారాలు మిరియాలు నూరకూడదు. ఆల స్యంగానైనా ఒకసారి తెచ్చారనుకో! మనం ఎంతో సంబర పడిపోయి నట్టు ఆయన్ని మెచ్చుకుంటే- మన మీద ఆయనకు శ్రద్ధ పెరుగు తుంది. సరిగ్గా నేను అదే చేస్తున్నాను. అందుకే ఆయనకు నేనంటే"

"అర్థమయింది వదినగారూ! ఈ అయిదు రోజుల నుంచి మిమ్మ


గెల్చుకోండి! గెల్చుకోండి!!

బహుమతి మొత్తం రు. 3000.00

**శ్రీ శారదా సాహిత్య పదావళి** (రిజిష్టరు నెం 3708)

ప్రథమ బహుమతి (ఆల్ కరక్ట్) రు 1500, ద్వితీయ బహుమతి (ఒక తప్పుతో) రు. 1000
తృతీయ బహుమతి (రెండు తప్పులతో) రు. 500

గమనిక: ప్రథమ విజేత ఒకరే ఐనచో ఆ రాయవు వన్ను వారే భరించవలయును

ఎంట్రీ ఫీజు: 1 ఎంట్రీ 1 రూ; 6 ఎంట్రీలు 4 రూ; 100 ఎంట్రీలు 75 రూ;




(ఆధారాలు: శబ్దార్థ చంద్రిక)

ముగింపు తేది: 30-5-79.

ఎంట్రీల పరిశీలన 3-6-79

ఫలితాలు 28-6-79 ఆంధ్రభూమి వీక్లీలో

ఆధారాలు. (అడ్డము) 1. శివుని కుమారుడు 2. భూమి, 3. నడిమి వ్రేలిని పెద్ద (బొటన) వ్రేలితో కూర్చి ధ్వనింప(జేయునంత కాలము) జేయుట. 4. ఒక తిథి. 5 ఇలాలు 6 దినమునందలి ఒక సమయము.

నిలువు: 2. గోడ కట్టుటలో నుపయోగించు బంకమటితోచేసి కాలవేయబడిన ఇటుక. 7 హిందువుల పవిత్ర జంతువు. 8. పుట 5 నలు.

—: నిబంధనలు :—

1. తెల్లకాగితముపై (టావులో ¼ సైజు) గళ్ళు గీసికొని గాని, అడ్రసు వ్రాసిన 30 పైసల కవరువంపి అచ్చు ఎంట్రీలు తెప్పించుకొనిగాని పూరిచేసి పంపవలెను.
2. ఒకరు ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును ప్రతి ఎంట్రీపై విడివిడిగా స్పష్టముగా తమ అడ్రసు వ్రాయవలయును. ఎంట్రీలతోపాటు M.O. చేసిన రశీదు గాని, క్రాస్ చేయని I.P.O. లు(I.P.O. లపై ఏమీ వ్రాయవద్దు) గాని జతచేయని ముగింపు తేదీ తరువాత వచ్చు ఎంట్రీలు ఎంత మాత్రమూ పరిశీలింపబడవు. కవరుపై మీ, మా అడ్రసులు వ్రాయుట మంచిది.
3. స్థానిక ప్రభుత్వ జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖా గ్రంథాలయంలో సీలుచేసి యుంచబడి (పెద్దల సమక్షమున)తెరువబడు కీసొల్యూషన్‌తో సరిపోలని ప్రతి గడి అక్షరము ఒక తప్పుగ ఎంచబడును.
4. ఒకరికన్న ఎక్కువ మంది విజేతలున్న బహుమతుల సొమ్ము సమంగా పంచబడును. పజిల్‌కు సంబంధించిన ప్రతివిషయంలోనూ మేనేజ్‌మెంట్ వారిదే తుదినిర్ణయం. వాదాదేవీలు నరసరావు పేట కోర్టులో పరిష్కరించు కొనవలెను
5. తపాలా గల్లంతులో జరుగు పొరపాట్లకు సంస్థ బాధ్యత వహించదు.
6. విజేతల లిస్టుకు తదుపరి పజిల్ ఎంట్రీలకు 50పై స్టాంపులు క్రింది అడ్రసుకు ఎంట్రీలతోపాటు పంపించండి.

మేనేజర్,
శ్రీ శారదా సాహిత్య పదావళి,
3-1-10, లలితానిలయం, నరసరావుపేట-522601.

(CA-2141)

# ఆకాశవాణి కబుర్లు

## ఈ శిక్ష తప్పదా?

ఢిల్లీ వార్తలు చదివేవారు శ్రోతల్ని పరీతంగా బాధ పెట్టేస్తున్నారు. తడుముకుంటూ ఏ గ్రీకో, లాటినో చదువుతున్నట్లుగా వుంటుంది. పైగా ఉచ్చారణ కూడా అంతంత మాత్రమే! 'కొవిగిన్' అనటానికి బదులుగా 'కసిగిన్' అనీ 'రవీరేకి 'రాబీరాయ్' అనీ పలుకుతున్నారు. శ్రోతలకీ శిక్ష తప్పదా?

-సి ఎస్. రామకృష్ణ నిడదవోలు)

## పాట ఆపకండి!

ఎంతో ఉత్సాహంతో ఇష్టమైన పాటను వినా . . . . మిగిల వివరాలను తెలుపుతూ ఉత్తరం రాస్తే ఆపాట ఎప్పుడు వినిపిస్తాం తెలియ . . ఒకవేళ పాట వేసినా, పూరిగా విని పిస్తారనే గ్యారంటీ లేదు. పాట అవ కుండానే అత్యర్థయి జీపెంటు మొదలవు తుంది. వాణిజ్య విభాగం పాటలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వనక్కర్లేదు కేవలం పాటను మధ్యలో 'కట్' చేయట మైనా మానండి

-ఎస్.ఎల్ ఎ . . . . న్నా (హైదరాబాదు

## ప్రత్యేకత?

కడప కేంద్రం నుంచి సుభాషితాలు ప్రసారమయ్యే . . . రెండు నెలలుగా ఎందుకో ఆ కార్యక్రమాన్ని రద్దుచేశారు. శ్రోతలు మెచ్చుకునే కార్యక్రమాలు ప్రసారం చేయడమే అరుదు. పైగా కొత్త ఇంట్రెస్టింగ్‌గా వినే కార్యక్రమాల్ని రద్దుచేయడం కడపకేంద్రం వారి ప్రత్యే . . . కత అనుకోవ . . '

-కె సుబ్రహ్మణ్యం (కావలి)

## కొత్తనాటికలు!

యువవాణి కేంద్రం హైదరాబాదు వారు ఒక్కొక్క నాటికనూ రెండుమూడు సార్లు ప్రసారం చేస్తున్నారు. ఇలా చేయడం ఎవరి . . లాభం ?- అని ఆలో చిస్తే అ . . కేవలం ప్రశ్నగానే మిగుల తుంది

-జి విజేందర్‌రెడ్డి (కూనారం

## ఎందుకు!

విజయవాడ వివిధ్ భారతి వాణిజ్య విభాగం నుండి ఒగపతివారి రాదోవ చిత్రం (ముద్దులకొడుకు) లోని 'చిట పట చినుకుల మేళం' అన్న పాటను వరుసగా మార్చి 19, 20, 21, 22 తేదీలలో వినిపించారు నాలుగురోజులూ అదేపాట!

-ఆర్ శ్రీనివాసరావు (గుంటూరు.)

## ప్రవేశం?

బాల వినోదంలో మీ పిల్లలను పాడించ వచ్చును మీరాక కోసం ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఎదురు చూస్తూ వుంటుంది అని రేడి యోలో చెబుతూ వుంటారు. తీరా వెళితే అక్కడున్న సెక్యూరిటీ వాళ్ళు లోపల కాలు పెట్టనీయరు పాస్ కావా లంటారు.

-ఆంధ్రప్రదేశ్ ప్రజాతంత్ర యువజన సంఘం సూర్యాపేట ✻

---

ఈలోగా నేను ఏమీ ఎరగనటు నిద్రనటించ బోగాను బాబిగాడ్ని పసిలి గదిలోకి చేరి మరోక్షణాని పక్కనేదో కదులుతున్నటని పించి చూసే సరికి,

"అమ్మదొంగా! అప్పుడే నిద్రా లేచింది నెమ్మదిగా లక్ష్మి!

"ఊ! యింత ఆలస్యమయితే యెలా ?" అనబోయాను గటిగా! కాని.... కాని.... నా పెదాల్ని కదల నిసేనా.... కదల కుండా నొక్కే సింది అప్పటికే లక్ష్మి తన మృదు మధురాధరాలతో! యింకేముంది ? ఆ విషయాలు మీకు తెలియ నివి కావుగా

* * *

ఆ రాత్రి పాప కలలు కన్నది అని, కలలోనూ మా బాబిగాడ్ని చంటి పిలాడ్ని బుజ్జగించినటు అతని మెడ కట్టూ గోముగా చేతు లెసి జారిపోతు న్నట్టు- ఒకటేమిటి ? తనజీవితమే మారి పోయినట్లు.

* * *

"ఏరోయ్! తెల్లారకుండ లేచి నొ ఉంటిస్తున్నావు ?" అన్నాడు బాబి గాడు నన్నుచూసి.

"అరె! నువ్వా లేచేశావే! మీరు లేచేటప్పటికే కాఫీ యివ్వాలని—"

"ఏం ? మా అక్కయ్యగారు లేవ లేదా?పోని పాపనిలేపేవాడ్నిగా..."

"చాల్లేరా పెలవలు సరదాగా గడపడానికి వచ్చికూడ పాప చేత పనిచేయించడమా! అయినా నాకిది సరదాయేరా!"

"సరదానా?" ఆశ్చర్యంతోనోరు తెరిచాడు బాబిగాడు.

"అవున్రా! లక్ష్మి లేచే సరికి నేను లేచి స్టౌ అంటించి కాఫీ నీళ్ళు పడేసి—ముఖం కడుక్కుని-డికాక్షను తీసి ఉంచేస్తాను. అలా లక్ష్మికి తోడ్పడడంలో నాకెంతో హాయి ఉందిరా! ఆమెపట్ల నాకున్న ప్రేమ వ్యక్త పరిచేందుకు యిదొక మార్గం రా!" అన్నాను.

"మీది నిజంగా ఆదర్శ దాంపత్యంరా....అక్కగారు ఎక్కడ కష్టపడుతుందోనని నువ్వూ- నువ్వె క్కడ బాధపడిపోతావోనని ఆమె ఊ.. ంత అదృష్టవంతులురా.. అన్నాడు బాబిగాడు దీర్ఘంగా నిట్టు రుస్తూ!

క్షణంలో గతంలో పాప పట్ల తాను యిలా చేయలేక పోయానే అన్న విషయం గుర్తుకొచ్చింది బాబి గాడికి.

"అక్కడే ఉందిరా రహస్యం ఈ చిన్న విషయాన్ని యేసంసారం తెలుసుకుంటే అదే ఆదర్శవంత మవుతుంది.... అంతేనా! యిద్దరికీ యిష్టమైన వాటినే తెలుసుకుని ఎప్పుడూ అవే చేస్తుంటే కలతలు, కలహాలు రావు .. యిద్దరిలో ఏ ఒక్క రైనా యెంత చిన్న పని చేసి నా కొండంత సంతోషంతో మెచ్చు కోవడం నేర్చుకుంటే- అది సుఖ సంసారానికి సహాయపడుతుంది .."

"నీ దగ్గర చాల నేర్చుకోవాలిరా ఈ మాత్రం తెలిసికోలేక...." అన్నాడు బాబిగాడు

"ఒరేయ్! యింకో చిన్న పాయింటు చెప్తా వింటావూ యింట్లో వంకాయకూరలో ఉప్పెక్కు వదనుకో-వెంటనే—"

"మొహాన్నేసి కొడతాను.. ఒళ్ళూపై తెలియకుండ ఉప్పెక్కు వేస్తే—"

"అదే కూడదు... ఆ కూర బాగు లేదు... నీకు వంట చేతకాదు. అని దెప్పిపొడిచేకన్నా—"

"మరి నువ్వైతే ఏం చేస్తావురా!" అని తీవ్రంగానే అడిగాడు.

"ఏం చేస్తానా! అమ్మాయీ! వంకాయ కూరలోకి యింకా నాలుగు ముక్కలు తక్కువయ్యాయి... ఇంకో రెండు కాయలు తరిగితే ఉప్పు సరిపోయేది.... అంటాను దాంతో ఆవిడ అర్థం చేసుకొని 'ఉప్పెక్కువయిందికదూ' అని బాధ పడుతుంది.... ఇలా రెండో పక్క నుంచి పరుక్కు రావాలిరా... న్నాను.

"ఏమిటేమిటి ? పొద్దునే వంటింట్లో చేరి గుసగుసలాడు కున్నారు...." అంటూ లక్ష్మి పాప వచ్చేశారు యింతలో—

"అబ్బే! అబ్బే! ఏంలేదు... అంటూ యిద్దరం అక్కడి నుంచి జారుకున్నాము.

* * *

మరో రెండురోజులకు బాబిగాడు పాప— పిల్లలు యిద్దరు— తిరుగు ప్రయాణమయ్యారు. ఈసారివాళ్ళిద్దరిలో క్రొత్త కళ-పదేళ్ళనాటి పెళ్ళి కళ- కలకలలాడుతూంది... క్రొత్త దంపతుల్లా సిగ్గుపడుతున్నారు... ఎటొచ్చీ పక్కన పిల్లలు కూడ ఉన్నారు.... అంతే తేడా! అంతా ఆనందంగ, తృప్తిగా, హాయిగా వెళ్ళారు....

వాళ్ళందర్నీ బస్సెక్కించి ఇంటికి చేరాను. కాలి బూట్లు విప్పి, చొక్కా తీసుకొంటున్నాను

"అయిందా సంబడం! యిలా సంసారాల్కి, సంసారాల్ని వదేసి రోజులు పోషిస్తూ కూర్చుంటే మన సంసారం-మనం చిప్పాకర్రాపుచ్చు కుని వీధిన పడాల్సిందే!" అంటూ ఒక్క విసురు విసిరింది లక్ష్మి.

కొయ్యబారిపోయాను నేను.... ఆదర్శ సంసారమనుకుంటున్న మా సంసారంలోనా ఈ కోప తాపాలు! నా లక్ష్మేనా యీ మాటలు అంటు న్నది! తల పైకెత్తి చూశాను.... అటు వైపు తిరిగి ఉంది లక్ష్మి! క్షణంలో యిటు తిరిగింది.

"ఏం? అలా కొయ్యబారి పోతారేం? మొగుడు ఇంటికి రాగానే ఇలా అడక్కూడదనేగా మనం చెప్పు దల్చుకున్నది! ఏమంటారు? ఎలా యాక్టు చేశాను...." అంటూ దగ్గర కొచ్చింది.

ఈసారి మళ్ళీ కొయ్యబారి పోయాను. ✻

Printed and published by T. Chandrasekhar Reddy . . hall of Deccan Chronicle from 36, Sarojini Devi Road.
Secunderabad 500003. Editor K. Chenna Reddy.